
మాడరన్ థియేటర్స్ వారి
సవతిపోరు

సవతిపోరు. 1952

తారాగణం

*

జి. ముత్తుకిృష్ణ ... నారాయణగుప్త
కె. కె. పెరుమాళ్ ... కేశవదాసు
ఎ. కరుణానిధి ... వీరాిజు
పులిమూట రామస్వామి ... బైరాిజు
మాస్టర్ రామకిృష్ణ ... ఉత్తముడు
మాస్టర్ సుధాకర్ ... సుందరుడు
తిరుపతిస్వామి ... కోయరాజు
మాధవన్ ... జ్యోస్యుడు
యమ్. యస్. కిృష్ణన్ ... గుమాస్తా
సౌందరరాజన్ ... వైద్యుడు
ఎ. యస్. మణి ... పంతులు
యమ్. ఎ. గణపతి ... పంతులు
కె. కె. సౌందర్ ... సుబ్బయ్య
యస్. జానకి ... సత్యవతి
టి. ఎ. జయలక్ష్మి ... రూపవతి
టి. ప. ముత్తులక్ష్మి ... అలివేణి
M. S. S. భాగ్యం ... అలక
గంగారత్నం ... ఎరుకలసాని
కె. టి. ధనలక్ష్మి ... అవ్వ

కథాసంగ్రహము

తొమ్మిదికోట్ల మొహారీలకు అధికారియైన నారాయణ గుప్తకు పెళ్లయి ఆరేళ్లయినా సంతానంలేదు. ఈసంతాపం వల్ల భార్య రూపవతితో సంఘర్షణపడే రోజుల్లో, వ్యాపార సంబంధంగా అమరావతి వెళ్తాడు. అక్కడ తనస్నేహితుడు కేశవదాసు కూతురు, తనబాల్యస్నేహితురాలైన సత్యవతి అనే రైతుకన్యను రెండవభార్యగా చేపడతాడు.

సవతి రాకవల్ల తనపరపతి తగ్గడం, నారాయణగుప్త ప్రేమ తనమీద సన్నగిలడం తెలుసుకున్న రూపవతి, సత్యవతిని తరమడానికి కుట్రచేస్తుంది. సత్యవతి కులంతక్కువదని ఆందోళనచెయ్యడానికి తనతమ్ముడు వీరరాజుద్వారా ఊరు వాళ్లను రెచ్చగొడుతుంది. ఊరువాళ్లను నారాయణ గుప్త లెక్కచెయ్యడు. అపజయం పొందిన రూపవతి పట్టువిడువలేదు. నారాయణగుప్త అనురాగం తనప్రక్కకు మార్చుకోడానికి,



తనకు సంతానం కల్గుతుందనే నమ్మకం అతనికి కలుగ చేస్తుంది. వైద్యుడికి డబ్బిచ్చిసరిచేసి తానుగర్భవతని నారాయణగుప్తకు చెప్పిస్తుంది. వైద్యుడి మాటలు నిజమని నమ్మి నారాయణ గుప్త రూపవతితో అనుకూలంగా వుంటాడు.


ఈసమయంలో సత్యవతి నిజంగా గర్భవతి అవుతుంది. ఈవిషయం తెలుసుకున్న రూపవతి, సత్యవతిని తరమడానికి పన్నాగం పన్నుతుంది. ఒకరోజురాత్రి నారాయణగుప్త రూపవతి గదిలో మాట్లాడుతుండగా, ఆమెచెలికత్తె అలకవచ్చి. సత్యవతి గదిలో మగగొంతు వినిపించిందని చెపుతుంది. సత్యవతి పడకమీద ఎవరో కూర్చున్నది చూసి నారాయణ గుప్త ఆత్రంతో చేతిలోని కత్తి విసురుతాడు. వీపుమీదికత్తితో అవ్యక్తి పరుగెడుతాడు. సత్యవతి వ్యభిచారని నమ్మిన నారాయణగుప్త ఆమెను యింటినుండి వెలిగొడతాడు. సత్యవతి, తండ్రి ఆసరాకోరి వస్తుంది.

వ్యభిచారిణి పట్టంతో వచ్చిన కూతురికి ఆధారం యివ్వడం అవినీతని కూతుర్ని వెళ్లగొడతాడు కేశవదాసు. విధిని దూషించి ఆత్మహత్యకు నదిలో దూకుతుంది సత్యవతి. కోయరాజొకడు ఆమెను కాపాడి శీలాన్ని చెరుపచూస్తాడు. తప్పించుకు పారిపోయిన సత్యవతి, ఒక అవ్వ ఆసరాతో ఘంటసాల ప్రక్కనున్న కాటూరు గ్రామంచేరుతుంది. అక్కడ ఉత్తముడనే కొడుకును కంటుంది.

తన తమ్ముడి ఉంపుడుకత్తె అలివేణికి పుట్టిన పిల్లవాడ్ని సుందరుడనే పేరుతో తనకు పుట్టినవాడని పెంచుతూంది రూపవతి.

పన్నెండేళ్లు గడిచినై ఉత్తముడు పైచదువుకు ఘంటసాలవచ్చి సుందరుడు చదివేబళ్లోనే చేరుతాడు. ఉత్తముడికి, సుందరుడికి పొరాలతగవుపెరిగ - ఒకనాడు, ఉత్తముడు సుందరుడ్ని కొట్టి వాడిచొక్కా చింపుతాడు. సుందరుడిచంకలో "శూలపచ్చ" చూసిన పిల్లలుగోలచేస్తారు. సుందరుడు "శూలపచ్చను" రూపవతికి చూపించి ఏడవగా రూపవతీ వీర్రాజులు జెముడుపాలురాసి ''శూలపచ్చ'' మాపచూస్తారు. "శూలపచ్చ" విషయం నారాయణగుప్త చెవినిపడకుండా చేస్తారు. నారాయణగుప్త సుందరుడు దెబ్బలు తిన్నవిషయం విని, వీర్రాజుతో బడికివెళ్లి ఉత్తముడ్నికొట్టి, బడినుంచి తరుమమని పంతులుకు ఉత్తరువిస్తాడు. ఉత్తముడు సత్యవతికొడుకని తెలుసుకున్నవీర్రాజు, తల్లీకొడుకులను అంతం చెయ్యడానికి నిశ్చయిస్తాడు.

దెబ్బలు తినివచ్చిన ఉత్తముడు, నారాయణగుప్త మీద నేరంమోపడానికి తయారవగా సత్యవతి, కొడుకుతో



నిజం చెపుతుంది. తనతల్లిమీద మోపబడిన నిందమాపి, నారాయణగుప్తను లోంగదీస్తానని శపథంచేసి బయల్దేరుతాడు. స్నేహితుడు మాణిక్యం సహాయంతో ఉత్తముడు పలుచోట్లకు పోయి కుట్ర వివరాలు తెలుసుకుంటాడు. చివరకు అలివేణి యింట్లో తంత్రంగా దూరి శోధిస్తాడు.

ఈ సమయంలో సత్యవతిని అంతంచెయ్యడానికి ఆమె గుడిసెకి, వీర్రాజు మనుష్యులను పంపి నిప్పుపెడతాడు.

సత్యవతి గతి ఏమయింది?

ఉత్తముడి శపథం నెరవేరిందా? లోంగని నారాయణగుప్త లోంగేడా?

వెండితెర బదులు చెపుతుంది.


పాటలు

నారాయణగుప్త - రూపవతి

రూప: అందాల మలయమారుతమే! ఓరాజా!
బంధాలువేసె విరిజంటా! ఏమో
వినోదప్రియలీలా!
సుమచెలియల బాసలేమో!
అలిరాజేదరిచేరా
తీయని ప్రేమ సుధారసాలా
తేలాబాబులా! గ్రోలాబాబులా!

నారా: అందాలమలయమారుతమే! ఓరాణీ
బంధాలువేసెవిరిజంటా,
భామాకలాప మలివేణీ
చిరుతరగల రాగమేమో,
ప్రియుచేరా, మదిలోనా
కోరికతీరా సదాస్మరించే
ప్రేమామాటలే - భామాపాటలే.

రూప: కలువల చూపులేమో
నెలరాజూ దరిచేరా



ఆకసవీధి సదాచరించే
ప్రేమామావులా - భామామావులా !

ఇద్దరు : మనమనసులోని కోరికలూ
రతనాలౌగనులై
కురిపించు ప్రేమసౌధాలా
మురిపించు శోభచెలువారా.

అ లి వే ణి

వలచీనచెలికాడు ఇతడేనే
నిలువగని కొంతసేపూ
పో - నువుపో - నువుపో !
కృష్ణానదిలో - నృత్యముచేసే
ముద్దులమీనముజేసే - వీడు
వలలు వేయువచ్చినవాడే
పో - నువుపో - నువుపో !
వన్నెభ్రమతోసే - వీడు
వన్నెలవాడే సఖి
సుఖం పొందనివ్వవే కొంచెంసేపు
పో - నువుపో - నువుపో !
అడవిన్ నడయాడు ముద్దు

లేడిపిల్లను చేసే - వీడు
వేటలాడ వచ్చినవాడే
పో - నువుపో - నువుపో !

నారాయణగుప్త - సత్యవతి.

సత్య : విరితామర మగువసొగసె హోయీ
నవసౌఖ్యము గనవశమా
నాదు జీవితానా
ఒరిగుటే సుఖమయమగునో భువిలో
బాధలందిమనునో - ఏమో !

నారా : వేసవిలో - సెలయేరులె హోయీ
ఉయ్యాలలూగు - అలలా సుఖమే
కోరద చేసే - కోరద చేసే !

నారాయణగుప్త - సత్యవతి

సత్య : తొలకరివానలతో తీయగవా జీవలత
హోయీపూలంగొనా ! తీయగతావిగన
సరసతరా - ఓహో - జలధరమా !

నారా : మెరపుల బాలికతో మెసలేయీ మేఘమాలె
నీరైమారిసుధా - ధారగజారకదా
చేరగదె - నాతో - చేరగదె.



సత్య: తోటను కోకిలదె - కూసెనేదో
తొలిఋతువున్.

సారా: మీటవెనాయెదలో - వీణపయిన్ రాగముతే

సత్య: మధురపుభావములై - రాగములై తానములై
ఆహా - పల్లవులై - పాడీ కూడుదమా
కూడుదమా - హాయీ - కూడుదమా

సారా: పూవులగాలులవే - భావములే రేపెనహో
మన్మథతూపులకే

సత్య: నామనసే రేగెనహో?

సారా: ప్రియసీ! సాగుదమా
ప్రేమను వారిధిలో
తేలుదమా - మోహిని - తేలుదమా

సత్య: మోవిలో - మోవులిడి - ముద్దులతో మీరుదమా
మేనిలోమేనులిడి కౌగిలిలో చేరుదమా.

అలివేణీ - వీర్రాజు

వీర్రా: అల్లి అల్లి అల్లి - అల్లి అల్లి అల్లి

అల్లి: యో యో యో

వీర్రా: రహస్యం - రహస్యం - రహస్యం యిలారా

అల్లి: యిటుకొంచెం చూడండీ - ఓహోహోహోహో
ఇకమీద - ఆహా హా హా హా
ఒంటరిగ - ఛీ ఛీ ఛీ ఛీ ఛీ
ఒడిలో - మీ మీ మీ మీ
పాపాయి - వచ్చేను.

వీర్రా: రా! పిలుస్తేనే

అల్లి: ఇదో - వస్తేనే


వీర్రా: ఊ.

అల్లి: ఆ!
డబ్బుసంపాదించవోయ్ వృథాపోనీకా
ఇటుపై రెండు మూడాయె
పాపడుపుడితే లాలాలలా
బంగారు ఉయ్యాల కావాలోయ్!

వీర్రా: చింపుల్ తొక్కానే చిన్నారి -
యిల్లంత ఒకటే సందడి.
వేగిరము కంటావులే మగబిడ్డనే నీవు

అల్లి: అలిగే అందాల పాపకే
మెడలోనా గొలుసు కావాలోయ్
జలతారుగుడ్డలు కట్టాలోయి
కాళ్లగజ్జలు కావాలోయ్!

వీర్రా: అల్లీ! అల్లీ! పాపాయి
పుట్టినరోజూ వేడుకగా
గాజాబజానా మేళాలతో
పల్లకిలోనే ఊరేగుదాం.



రూపవతి

వయ్యారాలు - లాల్లా
వయ్యారాలు లాల్లా
వయ్యారాలు - విరారే
ఎంతో హాయి చేరే
సంతాపాలు - తీరే
తలపులు - మారే
హాయిగనీ సరాగా లా -
నా బ్రతుకే నవశోభగనే
తారనునే నెలరాజతనే
నాజీవదాతా ననుకూడే - ఆహా ననుకూడే !
మోదముగా సరివారుగనా
నాధునితో నడయాడెదనే
సంసార నేనే సుఖజీవి - నేనే సుఖజీవి !
తీయని తేనెల కాపురమే
మాయని తారల తోరణమే
ఆనందసీమా అలరెదనే వేనలరెవనే.

సత్యవతి


నా పాపమదేమో లోకానా
పగబూనె విధాతా నాపైనా
అపనిందకు గురియై మనుటేలా
ఏ పాపము లేదే నావలనా
నాకేలా ! శోధనేలా ?
మదిలోగల ఆశేమాసినదే
కరుణించెడివారే లేరాయె
నా పాలిట దేవుడు లేడాయె
పతిలోసిన పతినైరోదనతో
గతిహీనై చరించుట యింకేలా
నా వేదనకంతే లేదేలా ?

బాక్ గ్రౌండు సాంగు.

ఎటుపోదువె - చేలా - యీయిలా
మనుజులంటే - వీరలా ?
సహనమేలేని - సవతిపోరాయే - సరిలేదే !
సావాసాలు - సంబంధాలూ
విలువలేనీ - పలుకులే
కరుణలేనీ - కఠినులతో
సహనమేలేని - సవతిపోరాయె సరిలేదే !
పైమెరుగులు చూసే భ్రమలుపడీ
లోగుణములె వీడీ వలచెదరే
నరజాతికి పరువిదియే
నరజాతికి పరువిదియేనా ?
స్థిరశాంతికి చావేనా ?
స్థిరశాంతికి - స్త్రీకిక చావేనా ?

కోయడాన్సు - పాట.

స్త్రీ:— ఓ.................ఓ.................
పు: స్త్రీ:— లరర ఓ......లరర ఓ......లరర ఓ......



పు:— హాం - వగల...వగల...గలగలగలగల
చిలికే - రారారా - చిలకా
కిల్లాడితనమా - వలపుల చిలకా - తిరణాల సందడిలో
పు:— ఓరాణీ - తిరణాల సందడిలో
హాం - కోయన్నరాజా - తొలగిపోపోరా
గడిబిడి చేయకురా !
స్త్రీలు కోరస్:—ఓరాజా ! గడిబిడి చేయకురా !
స్త్రీ:— కల్లారమాడరా - పెళ్లాడతేవురా
బలే బలే ఆటలా - కువ్వా కువ్వా పాటలా
ఓ...ఓ—టింటకా.. టింటకా -
తెంచేయచాలునా - పాంచాల రాజావికావురా !
ధింకు తిల్లాం చలాకీగా సలామెట్టి పాడరా ?
పు:— జం జనకాపదాలతో - ఆడవే - ఆడవే - ఓ......

సత్యవతి జోలపాట

ఊగరా - ఊయ్యాలా ?
అన్నా - భావిదివ్యభాగ్యమే ఫలించే
కాపురమే - దూరమయె - పాపినినేనే
సుఖమేమియు లేదే బ్రతుకంతా నీవెకాజే -
నాసుతుడే - నాసుఖమే - గతినీవే నాకన్నా.
జ్యోతివై - రతనాలా - గనివై యిలలో వెలిసేనే
మదిలోగలబాధా - కనగా మాపెదవీవే ॥ఊగరా॥

సత్యవతి

కల్లకపటము లెరుగని - చిన్ని నాకన్నా
నిజం చెప్పేదా నాన్నా
నాకథ యీయిల ఘోరమే - కడు-ఘోరమే !
నిన్ను కన్నతండ్రి వూరేదో చెప్పనా
చెప్పి కన్నీటిధారలు రాల్తునా
ఏదారీ - తెన్ను - లేనీ తల్లీ దీనురాలన్నా
ఉన్నఊపిరే చన్నా - నాకథనే చెప్పలేనురా !

నువ్వు వర్ణోటి వంశప్రదీపమే - నీసవతమ్మ కనుగొన్న ద్రోహామే
ఏదారి తెన్నులేని తల్లి దీనురాలన్నా
ఉన్నఊపిరే చన్నా - నాకథ - నే చెప్పలేనురా !

సుందరుడు

బడీమాని - బం బం బం బం.
బడీమాని - బం బం బం బం.
బంతాటో - బిళ్లాగోణో - గంతులు వేసే - ఆడుదమా?
చదివినవాళ్లే చవటలుపో - చదువొదిలేసి - బడియెగవేసే
అందరు కలిసి - ఆడుదమా !
తోటలు - పేటలు - తిరిగితే చాలోయ్
ఊరంత ఏడుస్తారోయ్ !
బళ్లో పంతులు అడిగాడంటే - తప్పో ఒప్పో - మరి ఒప్పో తప్పో
అప్పుడే బదులు - గొప్పగా చెప్పవోయ్
తప్పితే తన్నులు - గుద్దులూ తప్పవోయ్!
ఒద్దురా ఒద్దురా చదువే ఒద్దురా
పంతులు గింతులు ఏమన్నా - పల్లేరుకాయలు పనవాలోయ్!
అమ్మానాన్నా ఏమన్నా - జంకేలేక బొంకాలోయ్ ॥చదివిన॥

మంగళం.

